

టీడీపీ నేత మన్నవ ఆధ్వర్యంలో

## 3వేల ఆటోలతో భారీ ర్యాలీ

2

17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
## అమరావతి
సోమవారం 11 డిసెంబర్ 2023 పేజీలు 8

## కార్పొరేషన్‌లో..
# కీచులాట..!



కార్పొరేషన్‌లోని నాయకుల మధ్య కీచులాట అసమ్మతికి దారితీసింది. ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా వున్న ఈ అసమ్మతి రానున్న కాలంలో మరింత పెరిగి కావటి మనోహర్‌ను మేయర్ పదవి నుండి దించే అవకాశం వుందని చెబుతున్నారు. గతంలో ట్రావెలర్స్ బంగ్లా కేంద్రంగా జరిగిన రహస్య భేటీలో శాంతించిన కార్పొరేటర్లు మరోసారి మేయర్ పదవి మార్పు కోసం గళం వినిపించేందుకు సిద్ధం అయ్యారని తెలిసింది. కొల్లి శారదా కూరగాయల మార్కెట్ లోని ఒక్కో దుకాణం నుండి రూ.5 లక్షలు చొప్పున చేసిన వసూళ్లలో అధికారుల వాటా ఎంత?, ఆ ప్రజాప్రతినిధికి ఎంత ముట్ట జెప్పారు అనే తర్జనభర్జనలో ఓ వర్గం మునిగిపోయి వుంది. కార్పొరేషన్ లోని రెవెన్యూ విభాగంలో ఒక్కో ఆర్ఐ నెలకు రూ. లక్ష చొప్పున ముడుపులు చెల్లించాలని ఓ అధికారి హుకుం జారీ చేసినట్లు తెలిసింది. ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిని ఎండ గట్టలేని పరిస్థితిలో కార్పొరేటర్లు వుండటం శోచనీయం.రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లలో కౌన్సిల్ సబ్ కమిటీల నియామకం జరిగినా.. జీఎంసీలో ఇంత వరకు కమిటీలు ఏర్పడకపోవడం గమనార్హం. ప్రజల సమస్యలకు గొంతుకగా కార్పొరేటర్లు సంధించే అనేక ప్రశ్నలను కౌన్సిల్ అజెండా నుండి తొలగించిన వైనం. ఇదిలా వుండగా చికెన్ వేస్టు నిర్వహణలో కార్పొరేషన్ విఫలం చెందడంతో ఓ న్యాయవాది నగర కమిషనర్‌కు లీగల్ నోటీసులు పంపారు.

గుంటూరు మేజర్ న్యూస్

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో నాయకుల మధ్య కీచులాట అసమ్మతికి దారితీసింది. నగర మేయర్ కావటి మనోహర్ ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని కొందరు కార్పొరేటర్లు అసమ్మతి వర్గంగా ఏర్పాటై నట్లు చెబుతున్నారు.

గత కౌన్సిల్ సమావేశానికి ముందు ట్రావెలర్స్ బంగ్లా వేదికగా సుమారు 20 మంది కార్పొరేటర్లు మేయర్ కావటి మనోహర్ నాయుడుకు వ్యతిరేకంగా అసమ్మతి రాగం ఎత్తుకున్నట్లు సమాచారం. రెండున్నరేళ్లు పదవీ కాలం ప్రాతిపదికన కావటి మనోహర్ నాయుడుకు మేయర్‌గా అవకాశం కల్పించారని.. రెండున్నరేళ్లు పదవీ కాలం పూర్తయినందున మేయర్‌గా మిగతా 2లో...

- మేయర్‌ను పదవీచ్యుతుడిని చేసేందుకు 20 మంది కార్పొరేటర్ల రహస్య సమావేశం ?
- మేయర్‌గా కావటి మనోహర్ నాయుడుకి నేడు జరగనున్నది ఆఖరి కౌన్సిల్ సమావేశమా ?
- కొల్లి శారద మార్కెట్ ఒక్కో దుకాణం నుండి వసూలు చేసిన రూ.5 లక్షల్లో ఎవరి వాటా ఎంత ?
- రెవెన్యూ విభాగంలో ఒక్కో ఆర్ఐ నుండి నెలకు రూ. లక్ష టార్గెట్ విధించిన అధికారి ఎవరు ?
- ఇంజనీరింగ్ విభాగంలో కాంట్రాక్టర్ల నుండి వచ్చే ముడుపుల రేటు పెంచింది ఎవరు ?
- టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి అంతే లేదా ?
- అనధికార హోర్డింగ్లు, కౌన్సిల్ సబ్ కమిటీల పై కార్పొరేటర్ల ప్రశ్నలకు సమాధానాలు ఏవి ?
- జనన, మరణ విభాగంలో సర్టిఫికెట్‌కు ఒక రేటు ఫిక్స్ చేసిన ఓ అధికారి
- కౌన్సిల్ అజెండా నుండి అనేకమంది కార్పొరేటర్ల ప్రశ్నలకు దొరకని సమాధానం
- చికెన్ వేస్టు వ్యవహారంలో జీఎంసీ కమిషనర్‌కు లీగల్ నోటీసులు



రైతులకు అండగా ఉంటాం..

## ఆందోళన చెందొద్దు

4

## ఆత్మహత్యలకు పాల్పడొద్దు

రైతు పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

నష్టపోయిన పొలాలకు ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలి

ఏపీ పీసీసీ చీఫ్ రుద్రరాజు

2



## కొల్లు రవీంద్రతోనే బందరు అభివృద్ధి

2



(మొదటిపేజీ తరువాయి)



## ఆత్మహత్యలకు పాల్పడొద్దు

### రైతు పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

### నష్టపోయిన పొలాలకు ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలి

### ఏపీ పీసీసీ చీఫ్ రుద్రరాజు

**తెనాలి, మేజర్ న్యూస్:** నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకి ఎకరాకు రూ.50 వేల ప్రభుత్వం నష్టపరిహారం కింద అందించాలని ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను రూరల్ మండలం నందివెలుగు, నేలపాడు గ్రామాలలో ఏపీ పీసీసీ చీఫ్ రుద్రరాజు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నష్టపోయిన ఏ రైతు కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దని, రైతు పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి పరిస్థితి చూస్తే పొలాలలోకి రాకుండా రోడ్లపై ఉండి పొలాలను పరిశీలిస్తున్నారన్నారు. గత మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి ఆరోగ్యరీత్యా అమెరికా వెళ్లే సమయంలో ప్రజల అవసరార్థమై ఆరోజుల్లో రూ.700 కోట్లు డ్రైనేజ్ ల కొరకు ఖర్చు పెట్టారని రాష్ట్రంలో అలా పని చేసే ముఖ్యమంత్రులు లేరని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి, తెనాలి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు ఉన్నారు.

## టీడీపీ నేత మన్నవ ఆధ్వర్యంలో 3 వేల ఆటోలతో భారీ ర్యాలీ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 3 వేల కిలోమీటర్లు చేరుకుంటున్న సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు మన్నవ మోహన కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు నగరంలో 3 వేల ఆటోలతో భారీ ఆటో ర్యాలీని నిర్వహించారు. గుంటూరు నగరంలో ఈ 3 వేల ఆటోల ర్యాలీని మన్నవ మోహన కృష్ణ జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు. ఈ ర్యాలీ నిద్దేశించి మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ లోకేష్ యువ గళం పాదయాత్ర దేశ రాజకీయాలలో సంచలనం అని కొనియాడారు. టిడిపి అధికారంలోకి రావడానికి యువ గళం యాత్రే పునాది అన్నారు. తెలుగు దేశం పార్టీ కి పూర్వ వైభావాన్ని, పునరుత్తెజాన్ని యువగళం తీసుకోచ్చింది అని మన్నవ మోహన కృష్ణ అన్నారు. లోకేష్ నాయకత్వ పటిమకు యువ గళం పాద యాత్రే నిదర్శనమన్నారు. యువ గళం యాత్రకు వైసిపి ప్రభుత్వం అనేక ఆటంకాలు కల్పించినా యాత్రను దిగ్విజయంగా కొనసాగించిన లోకేష్, టిడిపి శ్రేణులు అభినందనీయులు అన్నారు. యువ గళం పాదయాత్ర 200 రోజులు పూర్తయిన సందర్భంగా గుంటూరులో 200 ట్రాక్టర్లతో భారీ ప్రదర్శన నిర్వహించామని, ఇప్పుడు 3000 కిలో మీటర్లు చేరుకుంటున్న సందర్భంగా 3వేల ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించామన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తాము చేపట్టిన ట్రాక్టర్ల ర్యాలీకి, అలాగే పండుగ సందర్బంగా అందజేస్తామన్న చంద్రన్న కానుకలను ప్రభుత్వం అడ్డుకున్నా పార్టీ శ్రేణులు సమిష్టిగా నిలిచి కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఆయన ప్రతి ఒక్కరికి మన్నవ మోహనకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. మరో 3 నెలలలో టిడిపి అధికారంలోకి రావడం, ప్రజా రంజక పాలన అందించడం తథ్యమన్నారు. ర్యాలీ అసాంతం చంద్రబాబు,లోకేష్ మద్దతుగా నినాదాలు చేశారు.వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్ కి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఆటోల ర్యాలీలో టిడిపికి మద్దతుగా ఏర్పాటు చేసిన ప్లెక్సీలు అలరించాయి. కనీ వినీ ఎరుగని రీతిలో ఈ 3 వేల ఆటోల భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ మన్నవ మోహనకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# కార్పొరేషన్‌లో కీచులాట..!

(మొదటిపేజీ తరువాయి)

కావటిని తప్పించాలని ఆ వర్గం భీష్మించినట్లు సమాచారం. అయితే కార్పొరేషన్ పై పట్టున్న రాష్ట్ర స్థాయి కీలక నేత,జిల్లా ముఖ్య నేత సముదాయించడంతో అసమ్మతి కార్పొరేటర్లు వెనక్కి తగ్గినట్లు చెబుతున్నారు. కాగా, రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో వుంచుకొని ఎన్నికలు అయ్యే వరకు వేచి చూసి తిరిగి కావటి మనోహర్ నాయుడును పదవీచ్యుతుడిని చేసేందుకు పెద్దఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. నేడు కౌన్సిల్ సమావేశం జరిగాక తదుపరి కౌన్సిల్ సమావేశం సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఉంటుందని నాటికి కావటి మనోహర్ ను మేయర్ పదవి నుండి దించే అవకాశం వుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

కొల్లి శారదా కూరగాయల మార్కెట్ లోని దుకాణాలకు లీజు గడువు ముగిసినా ప్రస్తుతం దుకాణాలను నడుపుతున్న వారినే కొనసాగించే విధంగా హై కోర్టులో వ్యాజ్యాలు వేసేందుకు కార్పొరేషన్ లోని ఓ నాయకుడు,అధికారులు సహకరిస్తున్నట్లు చెబుతున్నారు. ఇందుకు ప్రతిగా ఒక్కో దుకాణ దారుడి నుండి రూ.5 లక్షల వరకు ముడుపులు తీసుకున్నట్లు వసూలు చెబుతున్నారు. ఈ మొత్తంలో అధికారుల వాటా ఎంత, ఆ నాయకుడి వాటా ఎంత అని కార్పొరేషన్ లో చెవులు కోరుకుంటున్నట్లు తెలిసింది. రెవెన్యూ విభాగంలో ఒక్కో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గతంలో రూ.60 వేల నుండి రూ.70 వేల వరకు పై అధికారులకు ముడుపులు చెల్లించే వారని.. అయితే ఈ కప్పాన్ని రూ. లక్ష వరకు పెంచాల్సిందే అని ఈ మధ్యే బాధ్యతలు స్వీకరించిన ఓ అధికారి హుకుం జారీ చేసినట్లు వినికిడి.



MOGILI VENKATESWARLU, Advocate
H.No:22-3-104, Ward No:44, 3rd Line Bharat Pet, Beside Narayana Junior College, Amaravathi road, Guntur town-522007, A.P.
Cell.No: 9948177757, 9959104120.
E-mail: venkateswarlumogili08@gmail.com

LEGAL NOTICE

Regd Post with Ack Due. Dt-10-12-2023

To,
Municipal Commissioner,
Municipal Corporation,
Guntur city, AP – 522003. Respondent

Health Officer, Municipal Corporation, Guntur [illegible] Lr.No.nill dated 06-06-2023, G.O.Ms.No.56 dated 04-11-2023 of Fisheries Department. 2) Chief Secretary [illegible] Rc.No.Rev.01/COOROMISC/20/2023-BG(Comp.No.[illegible]) dated [illegible]-07-2023 AP 3) Memo.No.[illegible]/AH.II(1)/2023 dated 08-06-2023 of Animal Husbandry, Diary Development and Fisheries (AH.II) Department 4) Guntur Collector [illegible] Rc.No.REVGNT-CSECOMIS(MISC)/279/2023-SA(C1)-COLGNT dated [illegible]-07-2023 5) [illegible] Lr.No.328/A3/2023 dated 13-04-2023 6) Inspector of Police, Old Guntur Police Station 7) Lr.No.nill dated 14-07-2023, Inspector of Police, Lalapet Police Station C.No.9 RTI/SHO-LPET/2023 dated 19-06-2023 8) Inspector of Police Kothapet, police Station C.No.76/RTI/SHO-Kepet/2023 dated 09-06-2023 9) Inspector of Police, Arundalpet Police Station Lr.No.nill dated 07-06-2023 10) [illegible] Dt-10-10-2023 11) [illegible] Dt-29-11-2023 12) [illegible] Dt-30-06-2023 13) [illegible] RTI [illegible] Dt-07-04-2023 14) ROC.NO.[illegible]/2022-F3 dated 30-08-2023 of Guntur [illegible] 13) RTI.No.[illegible]/2023-F2 dated 02-06-2023 of [illegible] Guntur, 14) Rc.No.REVGNT-CSECOMIS(MISC)/279/2023-SA(C1)-COLGNT of Collector and District Magistrate, Guntur dated 20-11-2023 15) Rc.No.REVGNT-CSECOMIS(MISC)/279/2023-SA(C1)-COLGNT of Collector and District Magistrate, Guntur dated 21-07-2023 [illegible]

[illegible] Ward Secretary, Environment Secretary [illegible] voluntary [illegible] trade licence [illegible] 06-06-2023 [illegible] Sanitary Supervisors and Sanitary Inspectors [illegible]

[illegible] Chief Secretary AP, Food Commissioner AP, Commissioner for Fisheries AP, Collector and District magistrate Guntur, Guntur Police Department [illegible] RTI [illegible] P.T.O

కమీషనర్ కీర్తి చేకూరికి అడ్వకేట్ పంపిన లీగల్ నోటీసు



ఇంజనీరింగ్ విభా గంలో కాంట్రాక్టర్ల నుండి వసూలు చేసే కమిషన్ల మొత్తాన్ని అర్ధ రూపాయి, రూపాయి,రెండు, మూడు రూపాయల చొప్పున అధికారులు ఇప్పటి వరకు పంచుకునే వారని.. అయితే ఈ కమిషన్ల వాటాలను మార్చాలని ఓ అధికారి భీష్మించినట్లు చెబుతున్నారు. ఇక టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతికి అంతే లేదని చెబుతున్నారు. అనధికార లే అవుట్లు, బిల్డింగ్ ప్లాన్ డివియేషన్ జరుగుతున్నా అధికారులు లంచాల మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. జనన, మరణ విభాగంలో ఓ అధికారి సర్టిఫికెట్ కోసం వచ్చే వారి నుండి రెండు నుండి మూడు వేల వరకు మనిషిని బట్టి ఒక రేటు నిర్ణయించి మరీ వసూళ్లు చేస్తున్నట్లు చెబుతున్నారు. దీనికి కోడ్ భాషలో అర్జీ వెనుక టిక్ మార్కు వంటి సందేశాలతో లంచాల చెల్లింపుల విధానం సాగిస్తున్నట్లు చెబుతున్నారు. సర్టిఫికెట్ల పై ఈ అధికారి ఆదాయం రోజుకు రూ.50 వేల నుండి రూ. లక్ష వరకు వుంటుందని చెబుతున్నారు.

### కార్పొరేటర్ల నోరు కట్టేస్తున్నారు

వార్డుల్లోని ప్రజలు తమ ప్రతినిధులుగా కార్పొరేటర్లని ఎన్నుకొని కౌన్సిల్ కు పంపిస్తారు. వార్డుల్లోని సమస్యలను కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశాల్లో ప్రస్తావించి తమ గొంతుకగా నిలుస్తారని భావిస్తారు. కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశాన్ని వేదికగా చేసుకుని తమ గళాన్ని వినిపించే ప్రయత్నం చేస్తారు.సమస్యలను కార్పొరేషన్ అధికారులు, మేయర్ దృష్టికి తెచ్చేందుకు తాపత్రయం పడతారు.కాగా, గత కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు సంధించిన అనేక ప్రశ్నలకు ప్రస్తుత అజెండాలో సమాధానాలకు చోటు లభించలేదు. అనధికార హోర్డింగ్ లు, ప్రకటన బోర్డుల పై ప్రశ్నించిన కార్పొరేటర్లకు సమాధానంగా క్యూ ఆర్ కోడ్ విధానం అమల్లోకి తీస్తున్నట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. కానీ ఇంత వరకు క్యూ ఆర్ కోడ్ అమలైన దాఖలాలు లేవు. కౌన్సిల్ సబ్ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా నగరంలోని సమస్యలకు సత్వర పరిష్కారం, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు వీలు కలుగుతుందని కార్పొరేటర్లు అనేక పర్యాయాలు గళమెత్తారు.కాగా, కౌన్సిల్ ఏర్పాటై మూడు ఏళ్ళు కావస్తున్నా నేటికి కార్పొరేషన్ లో సబ్ కమిటీలు నియామకం జరగలేదు. రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ లలో ఇప్పటికే సబ్ కమిటీల నియామకం జరగడం గమనార్హం. ఇదేవిధంగా కార్పొరేషన్ లోని అనేక సమస్యల పై కార్పొరేటర్లు పదే పదే ప్రశ్నిస్తున్నా అధికారులు దాటవేత ధోరణి అవలంభిస్తున్నారని పలువురు కార్పొరేటర్లు వాపోతున్నారు.

### నగర కమిషనర్‌కు లీగల్ నోటీసులు

గుంటూరు నగరంలో కోడి వ్యర్థాలు ( చికెన్ వేస్టు ) నిర్వహణ సమర్ధవంతంగా జరగడం లేదని... కోడి వ్యర్థాలను సమీపంలోని చేపల చెరువులకు మేతగా వేస్తున్నారని.. తద్వారా ప్రజారోగ్యం, పర్యావరణానికి హాని కలుగుతుందని సామాజిక,పర్యావరణ వేత్తలు గగ్గోలు పెడుతున్నారు. ఎం. వేంకటేశ్వర్లు అనే న్యాయవాది అనేక పర్యాయాలు గుంటూరు జిల్లా కలెక్టర్,నగర కమిషనర్,మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కు ఆర్టీఐ యాక్ట్ ద్వారా లేఖలు పంపారు. ఆ లేఖలకు స్పందించిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కోడి వ్యర్థాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నట్లు సదరు న్యాయవాది వెంకటేశ్వర్లుకు తప్పుడు సమాచారం ఇచ్చారు.దీనికి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పై కేసు నమోదుకు గతంలోనే న్యాయవాది లీగల్ నోటీసు జారీ చేశారు. అయినను గుంటూరు నగరంలో కోడి వ్యర్థాల నిర్వహణలో కార్పొరేషన్ చర్యలు తీసుకోవడంలో విఫలం కావడంతో నేరుగా గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరికి లీగల్ నోటీసులు జారీ చేసినట్లు న్యాయవాది వెంకటేశ్వర్లు తెలిపారు.

# కొల్లు రవీంద్రతోనే బందరు అభివృద్ధి

### మాజీ ఎంపీటీసీ పేరుబోయిన నాంచారయ్య

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం మండలం చిరివెళ్ళపాలెం గ్రామంలో వైసీపీ పార్టీ గ్రామ మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు పేరుబోయిన నాంచారయ్య మరో 15 కుటుంబాలు వైసీపీ పార్టీ విడిచి తెలుగుదేశం పార్టీలో చేరారు. మచిలీపట్నం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో వీరంతా పార్టీ కండువాకప్పుకున్నారు. ఈ సందర్బంగా పేరుబోయిన నాంచారయ్య మాట్లాడుతూ కొల్లు రవీంద్ర తోనే బందరు అభివృద్ధి సాధ్యం అని మేమంతా నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని పేర్కొన్నారు. గడచిన నాలుగున్నార ఏళ్లలో మచిలీపట్నం గాని, చిరివెళ్ల పాలెం గాని కనీసం అభివృద్ధి జరగలేదని స్పష్టం చేసారు. అంతేగాక తన వారసత్వ రాజకీయాల కోసం గ్రామంలో చిచ్చుపెట్టే విధంగా వైసీపీ నాయకత్వం ప్రయత్నించడం, దీంతో మేమంతా విసిగి చెంది తెలుగుదేశం పార్టీ లో చేరుతున్నట్లు తెలిపారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మచిలీపట్నంని అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ నే అని ప్రజలందరికీ తెలుసు కానీ ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేసిన మోసానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు. తుఫాను దెబ్బకు గత వారం రోజుల నుండి రైతులు నాన్న ఇబ్బందులు పడుతుంటే కనీసం వారిని ఓదార్చే ప్రయత్నం కూడా చేయలేదని, కనీసం ఆ పంట పొలాలు పరిశీలించే కూడా ఈ నాయకులకు మనసు రావట్లేదని కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కనీసం పంట పొలాల్లోకి దిగడానికి కూడా ఇష్టపడటం లేదని అలాంటి వ్యక్తి రైతులకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రైతు ప్రభుత్వం రైతు



ప్రభుత్వం అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి ఈరోజు ఆ రైతులని నిట్ట నిలువనా మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీసం రైతుల గోడు వినాలని వారి పంటలను ఎనుమరైట్ చేయాలని లేకపోతే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు రైతులంతా సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, రైతు అధ్యక్షులు గోపుసత్యం, మాజీ జడ్పీటీసీ లంకే నారాయణ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కుంచె నానీ, సర్పంచ్ సిరివెళ్ల సాంబయ్య, క్లస్టర్ ఇంచార్జిలు లంకే శేషగిరి, తలారి సోమశేఖర్, మాజీ సర్పంచ్ లు మెండు భాను మూర్తి, వాలిశెట్టి విమనీస్, శ్రీపతి నాంచారయ్య, కొక్కిలిగడ్డ జయకృష్ణ, సుబ్బారెడ్డి, లంకే హారి, బాబు రావు, నాగుల్ మీరా, వాకలయ్య, నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# లంక ప్రాంతాల్లో వన సమారాధన సందడి కోలాహలం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** లంక ప్రాంతాల్లో వన సమారాధన సందడి కోలాహలం కొట్టోచ్చిన్నట్లుగా కనబడింది. కార్తీక ఆఖరి ఆదివారం కావడంతో వన భోజనాలు కాస్త కుల భోజనాలుగా మారి గ్రూపు భోజనాలు, బంధుమిత్రులు, స్నేహితుల భోజనాలు భారీ స్ధాయిలో జరిగాయి. మండల పరిధిలోని పులిగడ్డ ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ఉదయపు నడక మిత్రుల ఆద్వర్యంలో అన్నసమారాధన నిర్వహించగా పలు పాఠశాల విద్యార్ధులు అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని పాత ఎడ్లంక సత్యం తోటలో చైల్డ్‌హుడ్ గ్రూప్ సభ్యులు అన్నసమారాధన నిర్వహించుకోగా, చిన్నాపురం డాక్టర్ పోలంలో మచిలీపట్నంకి చెందిన పలువురు వన సమారాధన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. చైల్డ్‌హుడ్ గ్రూప్ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధన కార్యక్రమంలో గ్రూప్ కుటుంబ సభ్యులతో సహా భారీగా పాల్గోనడంతో ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించి కార్తీక మాసంలో ఉసిరి చెట్టు యొక్క ప్రాముఖ్యతను వేదపండితులు జమ్మలమడక భాస్కర శాస్త్రి వివరించారు. అనంతరం గ్రూప్ సభ్యులకు పలు రకాల పోటీలు నిర్వహించి ప్రధమ, ద్వితియ, తృతియ బహుమతులను అందచేసి మాట్లాడారు.

గ్రూప్ సెక్రటరీ లీలా కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మత్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రూప్ యొక్క ఉద్దేశ్యాన్ని తెలుపుతూ ప్రతిభావంతులైన నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని చదివించడమే ముఖ్య లక్ష్యం అని దినితో పాటు సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్గిస్తూ చేతివృత్తులపై శిక్షణ ఇచ్చి స్వతంత్ర్యంగా ఎవరికి వారే బ్రతికేందుకు దారి చూపించే విధంగా సేవా కార్యక్రమాలు ఉంటాయని గ్రూప్ తరుపున కొన్ని స్వగృహ స్వీట్స్ వంటి తయారు చేసి అమ్మకాలు జరుపుతూ వచ్చిన లాభాన్ని గ్రూపుకే వినియోగించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముందు ముందు సేవా కార్యక్రమాలను విస్తృత పరిచేందుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ట్రజరర్ కుందేటి రత్నాకర్, కామేష్, యాసం సోబన్‌బాబు, అన్నపరెడ్డి పిచ్చయ్య, మోపిదేవి శ్రీనివాసరావు, డా॥ కృష్ణమోహన్, ఎస్. నారాయణరావు, అన్నపరెడ్డి కృష్ణ, బండె శ్రీనివాస్ లతో పాటు పలువురు గ్రూప్ సభ్యులు పాల్గోన్నారు.

## నేత్రానందంగా స్వామి వారి శాంతి కళ్యాణం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నేత్రానందంగా స్వామి వారి శాంతి కళ్యాణాన్ని నిర్వహించారు. దివిసీమలో పురాతన దేవాలయంగా పేరొందిన అవనిగడ్డలోని రాజరాజేశ్వరి సమేత రాజశేఖర స్వామి వారి దేవస్ధానం (శివాలయం)లో కార్తీక బహుళ త్రయోధశిని పురస్కరించుకుని ఆదివారం స్వామి వారి శాంతి కళ్యాణాన్ని ఆలయ అర్చకులు ఘంటశాల పవన్ కుమార్ శర్మ బ్రహోత్వంలో కళ్యాణాన్ని నిర్వహించారు. కార్తీక మాస పూజల్లో భాగంగా నాల్గోవ సోమవారాన్ని పురస్కరించుకుని స్వామి వారిని 10 రకాల అనంతరం 11 వ రకం తో అన్నాభిషేకం చేయనున్నట్లు చెప్పారు. స్వామి వారికి లక్ష బిల్వార్చన, సహస్ర దీపారాధన వంటి భారీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సింహాద్రి రామనాధన్ బాబు చెప్పారు. సోమవారమే మాసశివరాత్రి కూడా కలిసి రావడంతో ఆలయ అన్నదాన కమిటీ ఆద్వర్యంలో నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారమే నిర్వహించగా 2 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్ధఅన్నప్రసాదాలను స్వీకరించారు.

## మంచు దుప్పటిలో దివిసీమ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమను మంచు దుప్పటి కప్పేసింది. ఆదివారం సూర్యోదయం అనంతరం మంచు దుప్పటి కప్పేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోన్నారు. ఎదురు ఎదురుగా వచ్చే వాహనాల లైట్‌ల వెలుగులు మాత్రమే కనిపిస్తూ ఉండటంతో ప్రాణాలను చేతిలో పెట్టుకుని ప్రాయాణాలు చేయవలసిన పరిస్ధితులు ఏర్పడ్డాయి. ఉదయం 9 గంటల వరకు మంచు పోరల్లోనే దివిసీమ ఉండటంతో ప్రయాణదారులు ఏ సమయంలో ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్ధితిలో ప్రయాణాలు చేయవలసిన పరిస్ధితులు ఏర్పడ్డాయి. మంచు దుప్పటిలో ఎదురు వచ్చే వాహనం దగ్గరకి వచ్చే వరకు కూడా అర్ధం కాకపోవడంతో కొంత మంది వాహన దారులు పక్కకు వాహనాలు నిలిపి రాకపోకలను నిలిపివేశారు. మొత్తం మీద మంచు దుప్పటి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసింది.

## ఆలయంలో పూజలు, అభిషేకాలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కార్తీకమాసం సందర్భంగా గొడుగుపేటలో వేంచ్చెసి ఉన్నా శ్రీ భ్రమరాంబ సమేత శాంతామల్లేశ్వరస్వామి దేవస్ధానం ఆలయంలో పూజ కార్యక్రమాలు, అభిషేకాలు, గోత్ర నామలతో పూజలు జరుగుతున్నాయి అని అలయ కమిటి వారు తెలిపారు. 12-12-2023 అనగా మంగళవారం స్వామి వారికి లక్షాభిల్వార్చన పూజ కార్యక్రమం, రాత్రి 7గంటలకు అన్నసమారాధన కార్యక్రమం జరుగును కావున భక్తులందరు విచ్చేసి స్వామి వారిని తిలకించి స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించి స్వామి వారి కృపాకు పాత్రులు కావలసింది గా కోరుచున్నాము అని తెలియజేశారు.

## ఆర్యవైశ్య ఐక్యవేదిక ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధనం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గాంధీ విద్యాలయంలో ఆర్య వైశ్య ఐక్యవేదిక ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సమాజానికి సూర్యచంద్రుల వంటి వారని ఆర్యవైశ్యులతో తనకున్న సాన్నిహిత్యాన్ని వేదికపై నెమరు వేసుకున్నారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే వారి తత్వం తనకు నచ్చిందని వారిని చూసి సమాజంలో ఎలా బ్రతకాలో నేర్చుకున్నానని బండి రామకృష్ణ అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్ మాట్లాడుతూ బండి రామకృష్ణ వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా తన ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు. రాజకీయాల్లో సేవే మార్గం అంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ మచిలీపట్నం నియోజకవర్గ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని బాబా ప్రసాద్ తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు కుల మతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాలతో సత్సంబంధాలు కొనసాగిస్తారని సమాజ శ్రేయస్సు కొరకు తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజాభివృద్ధికి కేటాయిస్తూ సమాజ శ్రేయస్సు కోసం పాటు పడతారని గడ్డం రాజు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య వేదిక ప్రతినిధులు మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, సాయి తదితరులు బండి రామకృష్ణను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఆర్యవైశ్య ఐక్య ప్రతినిధులు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్పందన కార్యక్రమం నిర్వహణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం (నేడు) ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ పి. రాజా బాబు పేర్కొన్నారు.

## స్వయంభు లింగాలకు ప్రత్యేక అభిషేకాలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆదివారం మంగినపూడి దత్త రామేశ్వర పుణ్యక్షేత్రంలో కార్తీక మాస సందర్భంగా మచిలీపట్నం మాజీ మంత్రి, శాసనసభ్యులు పేర్ని నాని దంపతులచే స్వయంభు లింగాలకు స్వయంగా అభిషేకం చేయుట, రుద్ర హోమం, ప్రత్యేక అభిషేకాలు పేర్ని నాని దంపతులచే (శ్రీ విష్ణుబట్ల. సూర్యనారాయణ శర్మ ఘనపాటి)చే నిర్వహించారు. తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు కురాళ్ళ.రమేష్ బాబు, మాటూరి.రాంబాబు, సూర్యనారాయణ, విఙ్ఞేశ్వర రావు, తదితరులు ఆలయ మర్యాదలతో సత్కరించారు.

## ఐడీఎఫ్సీ ఫస్ట్, హురున్ టాప్ 200 సెల్ఫ్-మేడ్ ఎంట్రప్రెన్యూర్స్ జాబితా విడుదల

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఐడీఎఫ్సీ ఫస్ట్ ప్రైవేట్ బ్యాంకింగ్, హురున్ ఇండియాలు 2000 సంవత్సరం తర్వాత స్థాపించబడిన భారతదేశంలోని 200 అత్యంత విలువైన కంపెనీల జాబితా ఐడీఎఫ్ సీ ఫస్ట్ ప్రైవేట్ హురున్ ఇండి యాస్ టాప్ 200 సెల్ఫ్-మేడ్ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ది మిలీనియా 2023 మొదటి ఎడిషన్ ను విడుదల చేశాయి. ఈసందర్భంగా ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ హెడ్-వెల్త్ మేనేజ్మెంట్ అండ్ ప్రైవేట్ బ్యాంకింగ్ వికాస్ శర్మ మాట్లాడుతూ... ఐడీఎఫ్సీ ఫస్ట్ ప్రైవేట్ హురున్ ఇండియాస్ టాప్ 200 సెల్ఫ్-మేడ్ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ది మిలీనియా 2023 జాబితాలోని టాప్ 200 స్వీయ- నిర్మిత వ్యవస్థాపకులు వివిధ పరిశ్రమల్లో విలువైన వ్యాపారాలను సృష్టించిన మొదటి తరం వ్యక్తులను గుర్తిస్తుం దన్నారు. అత్యంత శ్రమతో కూడిన పరిశోధన తర్వాత ఈ జాబితాను రూపొం దించిన హురున్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకోవడాన్ని ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ ఒక గౌరవంగా భావిస్తోందన్నారు. హురున్ ఇండియా చీఫ్ రీసెర్చర్ అండ్ ఎండీ అనాస్ రెహ్మాన్ జునైద్ మాట్లాడుతూ... ఐడీఎఫ్సీ ఫస్ట్ ప్రైవేట్ హురున్ ఇండియాస్ టాప్ 200 సెల్ఫ్-మేడ్ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ది మిలీనియా 2023 జాబితాలోని టాప్ 200 స్వీయ-నిర్మిత పారిశ్రామికవేత్తలు వయస్సు సమూహాలు, లింగం, భౌగోళిక పరంగా భారతీయ వ్యవస్థాపకత వైవిధ్యతను ప్రదర్శిస్తుందన్నారు.

## లంకపల్లి గ్రామంలో దుప్పట్లు పంపిణీ



**విజయవాడ, డిసెంబర్ 10, మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని పరిధిలోని లంకపల్లి గ్రామంలో షేరింగ్ అండ్ కేరింగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్టీ కుటుంబాలకు చలి నుండి రక్షించేందుకు ఇంటర్నేషనల్ బ్రాహ్మిణ్ పార్లమెంట్ రాష్ట్ర అధ్యక్షులు దినవాహి ప్రసాద్, గ్రామ సర్పంచ్ వేమూరి రత్నకుమారి రమేష్ చేతుల మీదుగా నాణ్యమైన దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా దినవాహి ప్రసాద్ మా ట్లాడుతూ చలిపులి నుండి రక్షించేందుకు పేదలకు ఈ దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఇటువంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముమ్ముందు ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఇటువంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ప్రజలందరూ కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శీలం రత్నరాజు, లంకపల్లి గ్రామం మాజీ సర్పంచ్ కనుమూరి వెంకటేశ్వరరావు, రామోజు రమేష్, శీలం కోటి శివచరణ్, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## ఘనంగా మానవ హక్కుల సంఘ మండలి దినోత్సవం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మానవతా సేవా స్వచ్ఛంద సంస్థ బాలికల వసతి గృహంలో మానవ హక్కుల సంఘ మండలి దినోత్సవ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిలకలపూడి సిఐ సి హెచ్ సతీష్ కుమార్ పాల్గొన్నారు. మానవ హక్కుల సంఘ మండలి దినోత్సవ సందర్భంగా బాలికలకు పండ్లు పంపిణీ చేశారు. మానవ హక్కుల సంఘ మండలి ఆధ్వర్యంలో చేసే ప్రతి కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మానవ హక్కుల సంఘ మండలి కృష్ణా జిల్లా అధ్యక్షులు కె వి వి సత్యనారాయణ ను, సభ్యులను అభినందించారు. ఈ విధంగానే ప్రజలకు మరింత సేవలు చేస్తూ ప్రజల మన్ననలు పొదాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘ మండలి కృష్ణా జిల్లా అధ్యక్షులు కె వి వి సత్యనారాయణ,కృష్ణా జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ మౌలాలి,కృష్ణా జిల్లా ఉపధ్యక్షులు శేషం నగేష్ బాబు,కృష్ణా జిల్లా స్పోక్ మెన్ కాగిత శంకర సాంబ శివరావు, కృష్ణా జిల్లా ఉమెన్ పోర్ట్ ప్రెసిడెంట్ నారగాని వాణి,కృష్ణా జిల్లా ఉమెన్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ తిలకచూరి రాజ్యలక్ష్మి, కృష్ణా జిల్లా ఉమెన్ పోర్ట్ వెల్ఫేర్ సెక్రటరీ కుంభ ఆదిలక్ష్మి, కృష్ణా జిల్లా ఉమెన్ పోర్ట్ కో - ఆర్డినేటర్ మేతుమిల్లి వెంకట దేవకీ,కృష్ణా జిల్లా మీడియా ఇంచార్జి కొండేటి సుబ్రహ్మణ్యేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యులు సేవా భావం కలిగిన వారు

**గుడివాడ, మేజర్ న్యూస్:** సమాజానికి సేవ చేయటంలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని వెనిగండ్ల రాము కొనియాడారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో వెనిగండ్ల రాము ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన విద్యాభ్యాసం వాసవి స్కూల్‌లో జరిగిందని రాము గుర్తు చేసుకున్నారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గానికి వెనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలిపి, అనంతరం జరిగిన కార్తీక వన సమారాధనలో పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆర్య వైశ్యులను కోరారు. తన సహకారం కూడా ఎప్పుడూ ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. తాళ్లూరి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, కృష్ణజిల్లా అధ్యక్షులు ఎక్కలి మణిదీప్, నూతన కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## కార్తీకమాస వనసమారాధనలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం తాలుకా ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్క్ ఆసోసియేషన్ (రి నెం.103/80) మైలవరం వారి ఆధ్వర్యంలో ఆదివారం మైలవరం పట్టణ శివార్లలో జరిగిన కార్తీకమాస వన సమారాధనలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రీషీయన్లకు శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజల దైనందిన జీవితంలో భాగమైన విద్యుత్తును నిరంతరాయంగా అందించే క్రమంలో ఎలక్ట్రికల్ వర్కర్ల పని ఎంతో కీలకం అన్నారు. ఇళ్ళలో విద్యుత్తు వెలుగులతో ప్రజల జీవితాలను ప్రకాశింపజేస్తూ ఎలక్ట్రిషియన్లు తమ పనిని సమర్ధవంతంగా చేస్తున్నారని అన్నారు. ఎంతో ప్రమాదంతో కూడిన ఈ పనిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ ఎలక్ట్రిషియన్లు సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్ల సంక్షేమం కోసం, వారి సామూహిక ప్రయోజనాల కోసం తన వంతు చేయూతనందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్లు శాసనసభ్యులు కృష్ణప్రసాదుని ఘనంగా సత్కరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్లియర్ విజన్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జి.కొండూరు మేజర్ న్యూస్:** పట్టణంలో క్లియర్ విజన్ కంటి ఆసుపత్రిని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదివారం ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## షాజహాన్ ఫ్లై యాష్ బ్రిక్స్ ఇండస్ట్రీ ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కాచవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన షాజహాన్ ఫ్లై యాష్ బ్రిక్స్ ఇండస్ట్రీని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. కొటికలపూడి సొసైటీ చైర్ పర్సన్ సయ్యద్ జానీ ఈ బ్రిక్స్ కంపెనీని ఏర్పాటు చేశారు. యూనిట్, బ్రిక్స్ మేకింగ్ యంత్రాన్ని ప్రత్యేకంగా ప్రారంభించారు. ప్రజలకు సరసమైన ధరల్లో బ్రిక్స్ అందజేసి, వ్యాపారంలో మంచి పురోభివృద్ధి సాధించాలని శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, సయ్యద్ జానీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం.. ఆందోళన చెందొద్దు





**నందిగామ, డిసెంబర్ 10, మేజర్ న్యూస్:** కొణతాలపల్లి, జయంతి గ్రామాల్లో తుఫాను కారణంగా కురిసిన వర్షాలతో నీటి ముంపునకు గురైన వరి పొలాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని జగనన్న ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పంట నష్టం అంచనాలకు ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేసింది. మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ప్రత్యేక కమిటీలు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి పంట నష్టం అంచనాలను నమోదు చేస్తారు. జగనన్న ప్రభుత్వం సంక్రాంతి లోగానే రైతులకు పంట నష్టపరిహారం అందించేలా జగనన్న ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. మరో 10 రోజుల్లో రైతు భరోసా కేంద్రాల్లో నష్టపోయిన రైతుల జాబితాలను సామాజిక తనిఖీల కోసం ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేలా ప్రభుత్వం నిబంధనలను సడలించింది.

రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులకు ప్రత్యేక సూచనలు చేశాం వాస్తవ నష్టాన్ని అంచనా వేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా ఉదార భావంతో వ్యవహరించాలని ఆదేశించాం అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కమ్మవారి వన సమారాధన



**నందిగామ, డిసెంబర్ 10, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కమ్మవారి కార్తీక వన సమారాధనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుటుంబాలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కమ్మ సంఘం నాయకులు నర్వనేని మురళి ఆధ్వ ర్యంలో కమ్మ కార్తిక వన సమారాధన కు ప్రత్యేక ఆహ్వానితులు గా విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి మాజీ మంత్రి నేట్టెం రఘురాం, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఎన్ఆర్ఐ నూతక్కి రామకృష్ణ ప్రసాద్. గుంటూరు కమ్మ హాస్టల్ కోశాధికారి గోరంట్ల పున్నయ్య, విజయవాడ కమ్మ సంఘం నాయకులు గుమ్మడి రామకృష్ణ, ఆచంట సునీత పలువురు నాయకులు పాల్గొన్నారు. సాంప్రదాయ పద్ధతిలో సత్యనారాయణ వ్రతాలు, పలు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆహ్లాదం కోసం పిల్లలకు పాటలు ఆటలు తదితర సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు పదివేల మంది ఈ వన సమారాధన పాల్గొని వారి ఆనందాన్ని ఆత్మీయులతో గడుపుతూ ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్తీక వన సమారాధనకు సహాయ సహకారాలు అందించిన వారికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## తెలుగు మహా సభలను జయప్రదం చేద్దాం



**గుడివాడ, మేజర్ న్యూస్:** తెలుగు భాషా సాహితీ వికాసాలకు అందివచ్చే కార్యక్రమాలన్నింటినీ సద్వినియోగం చేసుకుందాం అని కవి రచయిత వసుధ బసవేశ్వరరావు పిలుపునిచ్చారు. జనవరి 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో 2వ అంతర్జాతీయ తెలుగు మహా సభలు జరగనున్న నేపధ్యంలో ఆ ఉత్సవాల కృష్ణా జిల్లా సంచాలకుడిగా వసుధ వ్యవహరిస్తున్నారు. గుడివాడలోని కవులు కళాకారులు విద్యారంగ ప్రముఖులతో ఆయన సమావేశమై కార్యక్రమాల ఆహ్వానపత్రాలను అందరితో ఆవిష్కరింపచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా సాహిత్య వికాసానికి దోహదపడే ఈ మహాసభలకు పెద్ద సంఖ్యలో సంప్రదాయబద్ధంగా హాజరై విజయవంతం చేయ్యాలని కోరారు. గుడివాడ నియోజకవర్గ సంచాలకులు ఎంవీస్వీ సత్యనారాయణబాబు విద్యా వేత్త చోడవరపు విజయకుమార్, కవులు డా. శ్రీనుబాబు, మోకా మాధవరావు, నటులు ఉపాధ్యాయులు సత్యనారాయణ, నరహరశెట్టి ప్రసాద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కరాటి ఓపెన్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవం



**నందిగామ, డిసెంబర్ 10, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతుపేట ఓసి క్లబ్‌లో స్థానిక తెదేపా నేతలతో కలిసి జాతీయస్థాయి నాలుగవ వార్షికోత్సవ కుంగ్ ఫు కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్ కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రారంభించారు. కరాటే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కరాటే అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దర్శనానికి బయలు దేరిన స్వాములు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వేంచ్చేసి ఉన్న పంబాబాలుడు హరిహర పుత్రుడు అయిన అయ్యప్ప స్వామి వారిని దర్శించుకునేందుకు ఇరుముడులతో స్వాములు బయలుదేరారు. అవనిగడ్డ శివారు కొత్తపేటలో మాల ధరించి అయ్యప్ప భక్తులు 41 రోజుల పాటు ఉదయం, సాయంత్రం సంధ్యావేలలో ఎముకులను కొరికే చలి, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా స్నానాలు ఆచరించి వారి వారి శక్తి కొలది స్వామి వారికి పూజలు నిర్వహించి ఒ ఒక పూట భోజనం రెండు పూటలు అల్పాహారంతో స్వామి వారికి పూజలు నిర్వహించి ఆదివారం దివిసీమ ఆదిగురువు అయిన తుర్లపాటి రాంమోహన్‌రావు గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకుని బయలుదేరారు. ఇరుముడి పూజా కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు పాల్గొని పూజలు నిర్వహించి స్వామి వారికి దక్షిణ సమర్పించి సాగనంపారు.

## యాదవ కార్తిక వన సమారాధనలో బండి రామకృష్ణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆదివారం మార్కెట్ యార్డ్‌లో జరిగిన యాదవ కార్తిక వన సమారాధన కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ యాదవులు చరిత్ర కలిగిన వారని ద్వాపర యుగం నుండి నేటి వరకు చరిత్రలో యాదవులకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. యాదవులు కష్టజీవులని యాదవులతో సత్సంబంధాలు కలిగివున్నానని వారి కష్టాలు నేను దగ్గర నుండి చూసిన వాడినని తెలిపారు. యాదవ కార్తీక వన సమారాధనలో పాల్గొంటం నాకు ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని ముఖ్యంగా గేదెల పెంపకం దారులకు ప్రభుత్వం ప్రత్యేక స్థలాలు కేటాయించి సబ్సిడీ రుణాలు అందించాలని పాల ఉత్పత్తికి ప్రోత్సాహం అందించి రుణ సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మచిలీపట్నంలో స్థలాభావం చేత పాడి పరిశ్రమ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. యాదవ సంఘం నాయకులు పల్లపాటిచినబాబు, శేకు బోయిన సుబ్రమణ్యం, ధర్మరాజు, నాగేశ్వరరావు యాదవ సంఘం నాయకులు బండి రామకృష్ణను సన్మానించి మేమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, జనసేన పార్టీ నాయకులు యాదవ సంఘం ప్రతినిధులు సంఘ సభ్యులు యాదవ సామాజిక వర్గ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు నేనున్నా.. నేను వచ్చాను అండగా ఉంటా...

## ఎంటీఎంసీ వైకాపా అధ్యక్షులు వేమారెడ్డి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ప్రతి వైకాపా కార్యకర్తకు అండగా నేనున్నాంటానని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ వైకాపా అధ్యక్షులు దోంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం మంగళగిరి బైపాస్ రోడ్డు జెస్ట్ బేకరీ వద్ద ఎంటిఎంసి వైకాపా కార్యాలయంను ప్రారంభించారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలో వైకాపా నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ నేటి నుండి కార్పొరేషన్ పరిధిలో పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా పరిష్కారించేందుకు నా వంతు కృషి చేస్తానని వేమారెడ్డి అన్నారు. మంగళగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్ధి ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుంది. అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటాం. ఎమ్మెల్యే ఆర్కే వ్యతిరేక సమావేశం కాదిది అన్నారు.

**బీసీలకు పెద్దపీట వేస్తున్న జగన్**

వైకాపా చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి మాట్లాడుతూ టిడిపి గ్రాఫిక్స్ పార్టీ అని, బీసీ ఊకదంపుడు పార్టీ అన్నారు. బీసీలకు పెద్ద పీట వేస్తుందని సీఎం జగన్ అన్నారు. 2024 ఎన్నికలలో నారా లోకేష్‌ను చిత్తుచిత్తుగా 20 వేల ఓట్ల మెజార్టీతో ఓడించాలని పిలుపునిచ్చారు. కోట్లు కుమ్మరించిన లోకేష్ మంగళగిరి నుండి గెలిచే ప్రసక్తే లేదన్నారు. మంగళగిరిలో లోకేష్ రాజకీయ ఆత్మహత్యాలు చేసుకునే పరిస్థితులు నెలకొంటాయని గంజి చిరంజీవి అన్నారు. జగన్‌కు మంగళగిరి వైకాపా సీటును గెలిపించుకుని కానుకగా ఇస్తామని అన్నారు. మంగళగిరి వైకాపా ఎమ్మెల్యే సీటు నాదే అన్న అంతా ఉత్సాహంగా ప్రసగించిన గంజి చిరంజీవిని కార్యకర్తలు చప్పట్లు కొట్టి అభినందించారు. మంగళగిరి తహశీల్దార్ పై అవినీతి ఆరోపణలు చేసిన నిడమర్రు నాయకులు ఉయ్యూరు వెంకటరెడ్డి. సుమారు 40 మందికి పాస్ పుస్తకాల మంజూరూ చేయకుండా రిజెక్ట్ చేశారని ఆరోపించారు. ఉండవల్లి అవుట్ సోర్సింగ్ వాటర్ సప్లై అపరేటర్ అనాధికారిక అప్రకటిత సర్పంచ్ కోనసాగుతున్నారని ఉండవల్లి కార్యకర్తలు వేమారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అయా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా పని చేయటంతో పాటు కార్పొరేషన్ పరిధిలో ప్రతి ఊరు, ప్రతి ఇంటికి తిరుగుతానని వేమారెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాటిబండ్ల కృష్ణమూర్తి, బోమ్ము శివరామిరెడ్డి, బళ్లా శ్రీనివాసరావు, కల్లం సంజీవరెడ్డి, కల్లం అరవిందరెడ్డి, మంగళగిరి అంజుమన్ అధ్యక్షులు షేక్ అక్రం, దోంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, బాజీ గంగాధర్, అన్నే శేషారావు, ఎండి గోరేబాబు, దర్శి రమేష్, మేకా అంజిరెడ్డి, సుబ్బు, షేక్ మాబూ, పాలేటి కృష్ణావేణి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ప్రేమ విందు

**పొన్నూరు మేజర్ న్యూస్ :** హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో నిడుబ్రోలు శాంతోమ్ కరుణాలయం అనాధ ఆశ్రమంలో ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రేమ విందు కార్యక్రమంలో 250 మంది అనాధలకు అన్నదానం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిధి గా పాల్గొన్న డాక్టర్ ప్రేమ్ నాద్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ అనాధలకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాల ద్వారా మానవత్వాన్ని చాటుకుంటున్నారన్నారు. హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు డి రాజా మాట్లాడుతూ ప్రేమ విందు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో డా. శివకుమార్,డాక్టర్ కీర్తి, చల్లా వెంకట్రామిరెడ్డి, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పూర్ణ, భాస్కర్, సుధాకర్, సురేష్, సొంగ శరత్,సోనీ అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామంలోని శ్రీ శాంకరి మాత ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకారాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## గార్డెన్స్‌లో అలరించిన ఇంద్రజాల ప్రదర్శన



**గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్:** స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికగా శనివారం ఏ.పి. మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశిష్ట ఇంద్రజాల ప్రదర్శన పిల్లలను,పెద్దలను ఎంతగానో ఆకట్టుకుంది.ఆలయ ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, ఆలయ కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.ప్రముఖ ఇంద్రజాలికులు డాక్టర్ ఆర్.యల్. ప్రసాద్, జె.వి.ఆర్,వై.బాబూ నాయుడు,నాగరాజులు చక్కటి ఇంద్రజాలను ప్రదర్శించగా,పి.నాగేంద్ర టాకింగ్ టామ్ ప్రదర్శనను అద్భుతంగా నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.కార్యక్రమం అనంతరం దేవాలయ పాలకవర్గం వారు మెజీషియన్లను ఘనంగా సత్కరించారు.

# వంద రోజుల్లో ఏపీలో నిశ్శబ్ద విప్లవం..!

## ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో రాబోయే వంద రోజుల్లో పెను మార్పులు రానున్నాయనీ ఏపీపీసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు తెలిపారు. కాంగ్రెస్ తోనే ఏపీకి ప్రత్యేక హోదా లభిస్తుందని ఆయన అన్నారు. తాడేపల్లి మండలం చిర్రావూరు, గుండిమెడ గ్రామాలలో ఆయన ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**జగన్‌కు వ్యవసాయం తెలియదు..!**

రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు వ్యవసాయం అంటే తెలియదని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రైతులను పట్టించుకోవడం లేదనీ విమర్శించారు.ఆయన రైతు వ్యతిరేకి అని ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, పంట నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు ఎకరాలకు ఎకరానికి 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టాన్ని అంచనా వేసేందుకు కనీసం ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు కూడా రాలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తుఫాను దెబ్బకు 20 లక్షల ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని అన్నారు.



**కాంగ్రెస్ వలనే ప్రత్యేక హోదా..**

ఏపీకి కాంగ్రెస్ వలనే ప్రత్యేక హోదా సాధ్యమవుతుందని రుద్రరాజు అన్నారు. హోదా ఇచ్చేది, తెచ్చేది కాంగ్రెస్సే అన్నారు. ఏపీలో రాబోయే వంద రోజులలో నిశ్శబ్ద విప్లవం రాబో తుందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఏపీలో పెను మార్పులు రానున్నా యన్నారు. భావ సారూప్యత కలిగిన పార్టీలతో కలిసి పని చేస్తామన్నారు. మతతత్వ పార్టీ అయిన బిజెపి భావజాలాన్ని వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. షర్మిల వస్తానంటే కాంగ్రెస్ పార్టీ ఆహ్వానిస్తుందన్నారు. త్వరలో ఏపీలో స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి రాహుల్ గాంధీ విశాఖ వస్తున్నారు అన్నారు. అలాగే రాజధానిలో అమరావతి ఉద్యమానికి ప్రియాంక గాంధీ వస్తున్నట్లు తెలిపారు.

## వృద్ధులకు,వితంతువులకు వస్త్రాలు పంపిణీ



**తెనాలి రూరల్, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా నూతన వస్త్రాలు పంపిణీ చేయడం అభినందనీయమని పాస్టర్ చిక్కాల రాకడ పీటర్ పాల్ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నం ధర్మారావు తల్లిదండ్రులు కీ.శే భూషణం, దవనమ్మ 44వ వర్ధంతి సందర్భంగా రూరల్ మండలంలోని కొలకలూరు గ్రామ బైబిల్ మిషన్ ఆవరణలో వృద్ధులకు, వితంతువులకు ఆదివారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిక్కాల రాకడ పీటర్ పాల్ మాట్లాడుతూ ధర్మారావు తల్లిదండ్రుల వర్ధంతి సందర్భంగా వస్త్రాలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు.ఈ సందర్భంగా ఉన్నం ధర్మారావు మాదిగ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను ప్రతిఒక్కరు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం భూషణం, ఉన్నం భరత్, పొన్నెకంటి సందీప్ పాల్గొన్నారు.

## శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి దంపతులు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావు దంపతులు దేవస్థానంనకు విచ్చేశారు. ఆలయ సహాయ కమిషనరు యన్. శ్రీనివాసరెడ్డి, పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివ శంకరరావు, పాలకమండలి సభ్యులు హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలలో న్యాయమూర్తి దంపతులకు పాల్గొన్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశీర్వచనము అనంతరము న్యాయమూర్తి దంపతులకు శ్రీస్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి ప్రసాదములను ఆలయ సహాయకమిషనరు, పాలకమండలి చైర్మన్ అందజేశారు.

## స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రపై విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలి



**గుంటూరు కల్చరల్,మేజర్ న్యూస్:** విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రపై అవగాహన కల్పించుకోవాలని సంస్కార భారతి అధ్యక్షులు ఇంద్ల శ్రీధర్ బాబు హితవు పలికారు. భరతమాత పూజ దినోత్సవ వేడుకల సందర్భంగా బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీ పద్మావతి కల్యాణమండపం వేదికపై ఆదివారం జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సబ్ జూనియర్స్,జూనియర్స్,సీనియర్స్ విభాగాల్లో స్వతంత్ర సంగ్రామం పై క్విజ్ పోటీ, స్వతంత్ర సమరయోధుల పై ప్రసంగం, రామాయణంపై అబ్జిటివ్ టైపు పోటీలను కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సి.హెచ్. మస్తానయ్య జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించి మాట్లాడుతూ సంప్రదాయకళలపై ఆశక్తి,పలు రంగాలపై స్ఫూర్తి, దేశ భక్తిని కలిగించే పోటీలను నిస్వార్ధంగా నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షులు, కార్యవర్గాన్ని అభినందిం చారు. విద్యార్థిని విద్యార్థుల వందేమాతరం ప్రార్ధన గీతంతో పోటీలను ప్రారంభించారు.సభా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరణాత్మక సందేశాలను అందించి పలు రంగాలపై ఆసక్తికరంగా వివరించారు. ఆలయ పాలకమండలి వారు ప్రసాదాలను,దాతలు అల్పాహారం అందించి పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహించారు.

## రమేష్ బాబు ఆధ్వర్యంలో అన్నదానం



**తెనాలి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలాజీరావుపేట వద్ద శ్రీసిద్ధివిగ్నేశ్వరస్వామి ఆలయం వద్ద చెరుకూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమానికి డాక్టర్ ధూళిపాళ్ల రవీంద్రబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా ఆలయం వద్ద రమేష్ బాబు అన్నదానం చేస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొవ్వ పున్నయ్య, దొండపాటి కోటేశ్వరరావు, రామకృష్ణ, అర్చకులు మల్లేశ్వరరావు, భక్తబృందం పాల్గొన్నారు.

## రామనాథం ఆశ్రమంలో 103వ నేత్ర పరీక్ష శిబిరం



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి లోని రామనాథం చినకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవాశ్రమంలో ఆశ్రమ అధ్యక్షుడు రామనాథం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ది ఆదివారం 103వ ఉచిత నేత్ర పరీక్ష శిబిరం నిర్వహించారు. నేత్ర పరీక్ష చేయించుకొని కళ్ళజోళ్ళు అవసరం ఉన్న 50 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆక్యుపంచర్ వైద్య నిపుణులు డాక్టర్ ముంజంపల్లి శివకుమార్ పాల్గొని ప్రతి మనిషి శరీరం సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ఆక్యుపంచర్ వైద్యం ద్వారా అందుబాటులో ఉన్న విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ దీపాల సాంబశివరావు, ప్రానిక్ హీలింగ్ ప్రాక్టీషనర్ శంభునాథ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా కార్యదర్శి ముంజంపల్లి నాగరాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## 17న రాజధాని రైతుల భారీ బహిరంగ సభ



తుళ్లూరు మేజర్ న్యూస్ : ఈనెల 17వ తేదీన అమరావతి రాజధాని రైతుల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తాడికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గుంటూరు పార్లమెంటరీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు ఆదివారం తుళ్లూరులో అమరావతి ఉద్యమ కార్యాచరణ సమితి సమావేశం అయ్యారు ఈ సందర్భంగా అమరావతి జేఏసీ నేతలు ఉమ్మడిగా కార్యాచరణ రూపొందించారు నాగార్జున యూనివర్సిటీ వద్ద అమరావతి రైతుల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు అమరావతి ఉద్యమం ప్రారంభమై నాలుగు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఈ భారీ బహిరంగ సభకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. అమరావతి రైతుల త్యాగాలు మరువ లేనివని అమరావతి ప్రధాన ఎజెండాగా ఎన్నికలు జరుగుతాయని తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. అమరావతి ఉద్యమం మొదలై నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ సభకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ఇతర పార్టీల నేతలు హాజరుకానున్నట్లు అమరావతి జేఏసీ నేతలు వెల్లడించారు సభ ఏర్పాట్లు విజయవంతం పై ఒక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు అమరావతి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ నేతలు పువ్వాడ సుధాకర్ ధనేకుల రామారావు కొండెపాటి సతీష్ చంద్ర కాటా అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## ఏపీటీఎఫ్ మండల అధ్యక్షు కార్యదర్శులుగా సిహెచ్ నరేంద్ర కె.వి జోగేశ్వరరావులు ఏకగ్రీవ ఎన్నిక





పొన్నూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పొన్నూరు పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సిహెచ్ నరేంద్ర,కె.వి జోగేశ్వరరావు లుఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఏ పి టి ఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ ఏపీటీఎఫ్ సభ్యుల విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఏపీటీఎఫ్ కార్యవర్గ ఎన్నికలకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కె.బసవ లింగారావు నేతృత్వంలో ఎన్నికలఅధికారులుగాఎం.వెంకటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీద్ లు వ్యవహరించగా ఎన్నికల పరిశీలకునిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా వ్యవహరించగా పొన్నూరు పట్టణ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు వారు తెలిపారు.పొన్నూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సిహెచ్ నరేంద్ర కె.వి జోగేశ్వరరావు లతోపాటు గౌరవ అధ్యక్షులుగా ఎండి జియావుల్ హక్ ఉపాధ్యక్షులుగా, కే.నాగశాంతి జి రాజేష్ బాబు లు, కార్యదర్శులుగా ఏ వీర వర్ధన్ షేక్ ఖాదర్ భాషా వి శ్రీనివాస్ రావుజిల్లా కౌన్సిలర్లుగా డి రాజా ఎన్ వి రత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సిహెచ్ నరేంద్ర మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం సిద్ధంగా ఉన్నదన్నారు. 117 జీవోను, సిపిఎస్, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న ఉపాధ్యాయుల వ్యతిరేక విధానాలను ఆయన ఎండగట్టారు. వీరిని పలువురు ఉపాధ్యాయ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు, పొన్నూరు పట్టణ మండల ఏపీటీఎఫ్ శాఖల బాధ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య పరిరక్షణకు డీవీసీ హాస్పిటల్ కృషి



పెదకాకాని, మేజర్ న్యూస్ : ప్రజలకు అత్యున్నత మైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి వారి ఆరోగ్య పరిరక్షణకు ధూళిపాళ్ల వీరయ్య చౌదరి హాస్పిటల్ కృషి చేస్తుందని ఆసుపత్రి చైర్మన్ పొన్నూరు మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పెదకాకానిలో ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న డివిసి హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ల జ్యోతిర్మయితో కలిసి నరేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం ఖరీదు అయిపోయిన ఈ రోజుల్లో బడుగు బలహీన వర్గాల వారికి పేదలకు అత్యున్నతమైన మెరుగైన వైద్య సేవలుతక్కువ ఖర్చుతో చేరువచేయడంలో డివిసి ఆసుపత్రి ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని లక్ష్యంతో డి వి సి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ రోగులకు ఉచిత మందులు అందజేయడం జరుగుతుందన్నారు. వైద్యం సామాజిక స్పృహతో అందరికీ అందుబాటులోకి వచ్చినప్పుడే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అన్నారు ప్రజలు ఈ వైద్య శిబిరాలని ఉపయోగించుకొని అన్ని రకాల పరీక్షలు నిర్వహించుకొని వ్యాధులను నిర్ధారించుకొని తగు మందులు తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. పని ఒత్తిడి తీవ్రంగా ఉన్న ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల కూడా కొంత సమయం కేటాయించాలని కోరారు. పెదకాకాని శివాలయం రోడ్డు లో గల న్యూ ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు డి వి సి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. శిబిరం లో 450 మంది రోగులకు వైద్య సేవలు మందులు ఉచితంగా అందజేశారు. శిబిరం లో జనరల్ జనరల్ మెడిసిన్ కీళ్లు ఎముకలు విభాగములు స్త్రీలు ప్రసూతి విభాగములు జనరల్ సర్జరీ తదితర వైద్య సేవలు అందించారు జనరల్ మెడిసిన్ డా. వాణి, జనరల్ సర్జరీ డా. ఆసిష్, ఆర్థోపెడిక్స్ డా. వినయ్,, గైనకాలజి డా శృతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ సేవే లక్ష్యం గా ప్రతీ వారం పరిసర ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. తదుపరి శిబిరాన్ని 16 డిసెంబర్ 2023 శనివారం పెదకాకాని మండల పరిధిలోని నంబూరు గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. శిబిరాన్ని మెడికల్ డైరెక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ సందర్శించారు. హాస్పిటల్ సిబ్బంది తో సి.ఒ.ఒ, డా నవీన్ కరణం పాల్గొన్నారు. పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి కృష్ణ మండల పార్టీ కార్యదర్శి శ్రీనివాసరావు పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బోయపాటి రామ్మోహన్లు వైద్య శిబిరం పూర్తయ్యేంతవరకు ఉండి రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు కూసం బ్రహ్మారెడ్డి, దర్శి భాస్కరరావు, షేక్ అజీజ్, క్రోసూరి పూర్ణచంద్రరావు, ద్రా శివాజీ, బండ్లమూడి లాజర్, ఆత్మకూరి వెంకటేశ్వర్లు, ఆలపాటి సత్యనారాయణ, దర్శి వెంకటేశ్వరరావు, మోర్ల సురేష్, సంగ్గెపు సాంబశివరావు, తోట నారాయ్య దానబోయన శ్రీనివాస్, ఆలా శ్రీను, ఆలపాటి ఉమా మహేశ్వరరావు, మంజుల రామకృష్ణ తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## విద్వాన్ "కృష్ణ రామ రత్నం" శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి

గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం నెల వారి కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ప్రధాన కార్యదర్శి నేతి విశ్వేస్వరరావు ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజస్వామి కళావేదికగా విద్వాన్,"కృష్ణ రామరత్నం" ఆస్ట్రేలియా వారి శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి వైభవంగా జరిగింది. కచేరీలో త్యాగరాజ, ముత్తుస్వామి దీక్షితార్ వంటి పలు వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా ఆలపించి సంగీతాభిమానులను అలరించారు.వీరికి వయోలిన్ పై ఆర్.దినకర్, హైదరాబాద్, మృదంగంపై పీ. జయ భాస్కర్, హైదరాబాద్, మోర్సింగ్ లక్ష్మీ శంకర్,ఏలూరు వారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించి కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. ఉపాధ్యక్షులు ఎస్. గిరిజాశంకర్, సహ కార్యదర్శి వల్లూరి కిషోర్ కళాకారులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని కృష్ణ రామరత్నం కుటుంబసభ్యులు డాక్టర్ సూరత్ బ్రహ్మానందం జ్ఞాపకార్థం సౌజన్యం వహించారు.ఈ సందర్భంగా కారదర్శి నేతి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ సద్గురు త్యాగరాజస్వామివారి 177 వ ఆరాధన ఉత్సవాలు జనవరి 25 నుండి 31వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలి



పొన్నూరు మేజర్ న్యూస్ : నిన్న అంబేద్కర్ సెంటర్ లో ఒక వ్యక్తి మెట్లు ఎక్కి అంబేద్కర్ విగ్రహం దగ్గర తాగి హల్లచల్ చేయటం వల్ల దళితుల మనోభావాలు దెబ్బతిన్నాయని,అందులో భాగంగా కొంత మంది దళిత నాయకులు వారికి ఉన్న సమాచారం మేరకు మన దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో కూడా దేవుడుగా కొనియాడుతున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మద్యం సేవించి ఆ వ్యక్తి ప్రవర్తించిన తీరును నిరసిస్తూ నిన్న చేసిన కార్యక్రమానికి అన్ని వర్గాలు ప్రజలు సహృదయంతో అర్థం చేసుకుంటారు అని,అట్లాగే దళిత సంఘ నాయకులు,అంబేద్కర్ యువజన సంఘాలు సమన్వయం పాటిస్తూ అంబేద్కర్ మన పట్ల ఏమైతే ఆశించాడో యువత ఆ విధంగా అడుగులు వేయాలని కోరుకుంటూ,ఇప్పుడున్న అంబేద్కర్ విగ్రహం పెట్టి ఇప్పటికీ దాదాపు 30సంవత్సరాలు పైబడు అవుతుందని ప్రభుత్వం ముందుకు వచ్చి ఆ విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహం పెట్టాలని దాని చుట్టూ ఫినిషింగ్ ఎత్తుగా నిర్మించాలని కోరుకుంటూ... రాబోవు రోజుల్లో ఇట్లాంటి దురదృష్టకరమైన సంఘటనలు జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న.

# సేవాదృక్పథంతో చాటుకున్న రోటరీ క్లబ్



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి రాయల్ కన్వెన్షన్ హల్లో మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జ ఉచిత పంపిణీ శిబిరంలో 457 మంది దివ్యాంగులకు, ఎల్ఎన్4 కృత్రిమ చేతులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 31 50 గవర్నర్ డాక్టర్ భూసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎల్ఎన్ 4 కృత్రిమ చేయితో సాధారణ చేయి వలె దాదాపు అన్ని పనులను చేసుకోవచ్చు అన్నారు. వంట చేయటం టూ వీలర్ లేదా కార్ నడపడం, వ్యవసాయ పనులు, వెల్డింగ్ పనులు, భవన నిర్మాణ పనులు లాంటి అన్ని రకాల పనులు చేసుకోవడానికి ఎల్ ఎన్4 కృత్రిమ చెయ్యి చాలా అనువుగా ఉంటుందన్నారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకోబడిన ఈ కృత్రిమ చేతులు చాలా తేలికగాను దృఢంగాను ఉండటం ఉండటమే కాకుండా బ్యాటరీ కూడా అవసరం లేకుండా దివ్యాంగులకు అత్యంత అనువైన ప్రత్యామ్నాయంగా ప్రపంచవ్యాప్తంగా వాడబడుతున్నాయని తెలిపారు. సుమారు ?.2.00 కోట్లు విలువైన ఈ ప్రాజెక్టు లబ్ధిదారులు ఆంధ్రప్రదేశ్లోని 26 జిల్లాల నుంచి మాత్రమే కాకుండా తెలంగాణ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా ఉన్నారు. బెంగుళూరు జైపూరు హైదరాబాద్ నుండి వచ్చినటువంటి టెక్నిస్టు టెక్నీషియన్లు, మంగళగిరికి చెందిన 15 మంది ఫిజియోథెరపిస్టులు లబ్ధిదారులకు చేతులను అమర్చి వాటిని ఉపయోగించటంపై తర్ఫీదును కూడా ఇచ్చారు. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ, ఎథిక్స్ కమిటీ చైర్మన్ ముురుగుడు హనుమంతరావులు పాల్గొన్నారు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ రవి ప్రకాష్ రెడ్డి, రోటరీ జిల్లా 3150 పూర్వ గవర్నర్లు జాస్తి రంగారావు అన్నే రత్న ప్రభాకర్, తాళ్ల రాజశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ ఎలమంచిలి వేణుగోపాల్, అమెరికాకు చెందిన ఎల్ ఎన్ మెడ్యూస్ ప్రొస్తేటిక్ హ్యాండ్ ఫౌండేషన్ గ్లోబల్ అంబాసిడర్ కెవి మోహన్ కుమార్, ప్రాజెక్ట్ చైర్మన్ అనిల్ చక్రవర్తి, ప్రెసిడెంట్ ఆందేవేంద్ర, సెక్రటరీ గాజులశ్రీనివాస రావు, అందే మురళి మోహన్, డాక్టర్ వంశీకృష్ణ, నిరంజన్ గుప్తా, రాజశేఖర్ ప్రగడ, కౌతరపు వేణుగోపాల్, సుందరయ్య, బట్టు వెంకటేశ్వరరావు, రావెల శ్రీనివాసరావు తదితర రొటేరియన్లు ఈ భారీ సర్వీస్ ప్రాజెక్టును నిర్వహించారు. వీజే కాలేజ్, నిర్మలఫార్మసీ కాలేజ్, విమ్స్ ఫిజియోథెరఫీ కాలేజ్ తదితరవిద్యాసంస్థల విద్యార్థులు స్వచ్ఛందంగా లబ్ధిదారులకు సేవలుఅందించారు.

# మదర్ ధెరిస్సా జాతీయ సేవారత్న అవార్డ్ అందుకున్న డా. కొల్లూరి చిన్నా

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖరత్న కళా పరిషత్ వారు సంయుక్తంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పేదల పాలిటి పెన్నిధి మదర్ ధెరిస్సా జాతీయ సేవారత్న అవార్డును డా. కొల్లూరి చిన్నా అందుకున్నారు. కొల్లూరి చిన్నా గత నాలుగు దశాబ్దాలుగా పెడన పట్టణ, పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో వివిధ రకాల వ్యాధులకు అనేక ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పట్టభద్రులైన క్వాలిఫైడ్ డాక్టర్స్ చే పరీక్షలు నిర్వహించి లక్షలాది రూపాయల మందులను పేద ప్రజలకు ఉచితంగా అందజేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. కరోనా కష్టకాలంలో అనేకమంది పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులతో పాటు ఆరుగురు పేదలకు రెండు సంవత్సరాలు పాటు టిఫిన్లు, భోజనాలు అందజేసి ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందారు. కష్టాల్లో ఉన్న పేదవారికి అండగా నిలిచి నేను ఉన్నానని భరోసానిస్తూ ఆర్థికంగా చేయూతనిచ్చారు డా. కొల్లూరి చేసిన సేవా కార్యక్రమాలు సమాచార శాఖ ద్వారా తెలుసుకున్న శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ సంస్థల నిర్వాహకులు డా. కొల్లూరిని వస్త్ర కిరీటం, పూల బొకే, దుశ్యాలవాతో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రం, మదర్ ధెరిస్సా జాతీయ సేవారత్న అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ సంస్థల వ్యవస్థాపకులు పిఏ భాస్కరరావు ముఖ్యఅతిథి కంచర్ల అచ్యుతరావు ఆంధ్రప్రదేశ్, విశిష్ట అతిథి తెలంగాణ తెలుగు రాష్ట్రాల ఎంబీసీ గౌరవ అధ్యక్షులు డా. ఆకుమల్ల నాని, గౌరవ అతిథిలు సినీ దర్శకులు దుర్గివలస దివాకర్, కర్రీ సత్యనారాయణ, బొమ్మిడి సత్యనారాయణ, మనుపల్ల, పి. వెంకట సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం





**నందిగామ, డిసెంబర్ 10, మేజర్ న్యూస్:** మండలం లోని మునగచెర్ల గ్రామంలో మిఛాంగ్ తుఫాన్ దెబ్బతో పూర్తిగా పాడైపోయిన (ప్రత్తి,వరి) పంట పొలాలను తెదేపా శ్రేణులతో కలిసి నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రసిడెంట్ వీరంకి వీరాస్వామిన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ ప్రకృతి కన్నెర్ర తో రైతన్న జీవితం పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయిందనీ,పంట చేతికందే సమయంలో, అనుకోని అకాల వర్షాలు వరదలు రావడంతో రైతన్న పంట కనీసం చూసుకోవడానికి కూడా నోచుకోకుండా శూన్యమైయిపోయిందనీ వీరాస్వామిన్ ఆవేదన వ్యక్తంచేశారు.ప్రజా ప్రతినిధులు ఎక్కడ రండి రైతన్న బోరుమంటున్నాడు, వచ్చి పొలం గట్లలలో అడుగుపెడితే రైతన్నలు పడుతున్న బాధ రైతు కంట కన్నీరు వస్తున్నాయన్నారు. వేల ఎకరాలలో పంట నష్టం గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో సబ్సిడీలపై వ్యవసాయ పనిముట్లు,ఎరువులు,విత్తనాలు అన్ని రైతన్నకు అందుబాటులోకి చంద్రబాబు నాయుడు గ తీసుకువెళ్లారని ఈ ప్రభుత్వనికి గుర్తు చేశారు. వరి పంట పూర్తిగా నేల వాలింది.రైతు భరోసా అని చెప్పుకునే రైతు బోగస్ కేంద్రాల ద్వారా రైతన్నలకు జరిగిన న్యాయం ఏమి లేదనీ విమర్శించారు. అధికార పార్టీ నేతలు రైతన్నలకు జరిగిన పంట నష్టానికి ఎంత పరిహారం ఇచ్చి రైతన్నకు న్యాయం చేయబోతున్నారో తెలియజేయాలి. రైతన్నకు తగిన న్యాయం చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అకాల తుఫాను వలన పంటలు నష్టపోయిన రైతాంగానికి తగిన పంట నష్టపరిహారాలు తక్షణమే చెల్లించి రైతును ఆదుకోవాలని మేము గట్టిగా డిమాండ్ చేసున్నాం ఆని వీరాస్వామిన్ పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నందిగామ మండలం తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు (బుజ్జి) నందిగామ మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఉమ్మనేని విక్రమ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పుల బిక్షాలుమునగచెర్ల గ్రామ సర్పంచ్ పొంగులూరి నరసింహారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెమ్మసాని అశోక్,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతు సంఘ నాయకులు కొల్లూరు నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్ నల్లజాల రాంబాబు, నల్లజాల శ్రీనివాసరావు, చిరుమామిళ్ల రాము, నల్లజాల పూర్ణయ్య, గంట ఆంజనేయులు, పొంగులూరి పూర్ణయ్య, ఉన్న0 వెంకటేశ్వరావు, కృష్ణ , తదితర రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**తాడికొండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాల్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని జెడ్పీ సీఈవో మోహనరావు తెలిపారు. నుదురుపాడు, వేమవరం గ్రామాల్లో శనివారం వికసిత భారత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగించేలా ఉద్యోగులు కృషి చేయాలని చెప్పారు. పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం వల్ల వాటిని సక్ర మంగా వినియోగించుకుంటారని తెలిపారు. .అనంతరం వివిధ శాఖల నుంచి లబ్ధిపొందిన పలువురు పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విలియమ్స్, ఈవోపీఆర్డీ నిర్మల లక్ష్మీకుమారి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వి.నరేంద్ర, ఆర్. నారాయణ, జి.చంద్రశేఖర్, కార్యదర్శి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# గెలుపు పక్కా... అభ్యర్ది ఎవరైనా మెజార్టీపై దృష్టి పెట్టిన నారా లోకేష్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గంలో బలమైన పార్టీ క్యాడర్‌ను తయారు చేసుకోవటంతో పాటు, నియోజకవర్గంలో ఏనుగ పాదా లతో బలమైన పునాదులు వేసుకున్నారు నారా లోకేష్. 2019 ఎన్నికలలో మంగళగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓడిన టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ 2024 ఎన్నికలకు పక్కా ప్రణాళికతో సన్నద్దమైయ్యాడు. సంక్షేమ పథకాలను అందిస్తూ నియోజకవర్గ ప్రజల మనస్సు గెలుచు కున్నారు. 2019 నాటి పరిస్దితులకు భిన్నంగా ప్రభుత్వ వ్యతిరేకత, ఎమ్మెల్యే ఆర్కే వైఖరి, నియోజకవర్గంలో నియంతృత్వ పాలన, ఒక వైపు మచ్చలేని మహర్షీ అంటూ భజన బృందం బిపిఎల్ పోరాటం చేస్తుండగా, మరో వైపు అభివృద్ధి పనుల్లో అవినీతి, కులాతత్వవాదం, అధిపత్య ధోరణులు, నియో జకవర్గ ప్రజలే కాదు. బలమైన పార్టీ వైకాపా శ్రేణులే పాలకుడిని, పార్టీని విసర్జించుకునే పరిస్దితులు నెలకొన్నాయని స్వపక్షం, విపక్షం, విశ్లేషకుల నుండి వినిపిస్తుంది. గతంలో లోకేష్ ను వ్యతిరేకించిన వర్గాలే నేడు లోకేష్ కు బాసట నిలిచారు. లోకేష్ గెలిస్తే రాజధాని అభివృద్ధి, ఉపాధి, సంక్షేమం మెరుగౌతుందని భావన ప్రజల్లో బలంగా నాటుకుంది. దీనికి తోడు టిడిపి జనసేన పొత్తు మారింత బలాన్ని చేకూర్చింది. మంగళగిరిలో నారా లోకేష్ గెలుపు పక్కా అనేది సర్వేలు స్పష్టం చేస్తుండగా, అభ్యర్ధి ఎవరైనా మోజా ర్టీపైనే టిడిపి శ్రేణులు ఎక్కువ దృష్టిసారించాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ నియోజకవర్గంలోని అణగారిన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన స్దానిక యువతకు ఉపాధిపై నియోజకవర్గ ఎలక్షన్ మెనీఫెస్టో లో స్పష్టమైన హామీ ఇస్తారని నారా లోకేష్ కోసం ఎదురుచూస్తున్నారు.

# తుళ్లూరులో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

### హాజరైన తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ తెనాలి



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రం తుళ్లూరులోతెలుగుదేశం జనసేన పార్టీల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ను నిర్వహించారు. ఆదివారం తెనాలి శ్రావణ్ కుమార్ నేతృత్వంలో గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి జనసేన ఉమ్మడి కార్యచరణ రూపొందించారు ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. స్థానికంగా,ఇల్లు లేని నిరుపేదలకు,సొంత ఇల్లు ఇచ్చే విషయంపై వివరాలను నమోదు చేయడంతో పాటు భవిష్యత్తు గ్యారెంటీ పత్రాలను ఇంటింటికీ అందజేశారు గడిచిన వైసిపి పాలనలో ప్రజల్లో నానా ఇబ్బందులకు గురయ్యారని రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని ఎగతాళి చేసిన ఈ అరాచక ప్రభుత్వానికి తగిన విధంగా ప్రజల బుద్ధి చెబుతారని తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. రాజధానిలో నిరంతరం ప్రభుత్వాసుల్ని దోపిడీ చేస్తున్న అధికార యంత్రాంగానికి కానీ పాలక ప్రభుత్వానికి కానీ చీమకు నటైనా లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు రానున్న ఎన్నికలలో వైసిపి పాలక ప్రభుత్వానికి తగిన విధంగా గుణపాఠం జరిగి తీరుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకట సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, తుళ్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాటా అప్పారావు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు బెల్లంకొండ నరసింహారావు, చిలుకూరు వెంకట్ రెడ్డి కట్ట నరసింహారావు, తరిగోపుల సాంబశివరావు, దనేకుల రామారావు, ఆత్తిపట్ల బాలయ్య, శ్రీధర్ మొల్పురి శ్రీనివాసరావు చిలక బసవయ్య, పులి చిన్న, మండల టిడిపి సీనియర్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మానవ హక్కుల సంఘ మండలి దినోత్సవం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మానవ హక్కుల సంఘ మండలి దినోవత్సవన్ని ఘనంగా నిర్వహించిన కృష్ణా జిల్లా సభ్యులు. స్థానిక మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి లో గైనిక్ వార్డు లో గల 30 మంది బాలింతలకు రొట్టె,పండ్లు పంపిణీ చేశారు. ఎవరికి ఏ అపద వచ్చిన మానవ హక్కుల సంఘ మండలి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్షులు కె వి వి సత్యనారాయణ, కృష్ణా జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ మౌలాలి, కృష్ణా జిల్లా ఉపధ్యక్షులు శేషం నగేష్ బాబు, కృష్ణా జిల్లా స్పోక్ మెన్ కాగిత శంకర సాంబ శివరావు, కృష్ణా జిల్లా ఉమెన్ పోర్ట్ ప్రెసిడెంట్ నారగాని వాణి, కృష్ణా జిల్లా ఉమెన్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ తిలకచూరి రాజ్యలక్ష్మి, కృష్ణా జిల్లా ఉమెన్ పోర్ట్ వెల్ఫేర్ సెక్రటరీ కుంభ ఆదిలక్ష్మి, కృష్ణా జిల్లా ఉమెన్ పోర్ట్ కో – ఆర్డినేటర్ మేతుమిల్లి వెంకట దేవకీ, కృష్ణా జిల్లా మీడియా ఇంచార్జి కొండేటి సుబ్రహ్మణ్యేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో అన్నాభిషేకం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం బచ్చు పేట శ్రీ భ్రమరాంబా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం లో అన్నాభిషేకం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్తీక మాసం ఎంతో విశిష్టమైనది



**కార్తీక మాసంలో వనభోజనాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది**

**కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి, చెన్నం శెట్టి రాజు**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కార్తీక వన సమారాధన పురస్కరించుకుని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, తుంగల హరిబాబు, ప్రధాన కార్యదర్శి, కొట్టే రఘురాం ల ఆధ్వర్యంలో ఈడేపల్లి జెట్టి వారి తోటలో ఎంతో భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి, పలువురు న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు ఎంతో ఆనందంగా ఉల్లాసంగా ఆట పాటలతో గడుపుతూ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణాజిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి చెన్నం శెట్టి రాజు మాట్లాడుతూ కార్తీకమాసంలో వనభోజనాలకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్య సందేశాన్ని కార్తీక వనభోజనాలు మనకు చాటి చెబుతున్నాయి అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాల్లో భాగంగా ధర్మ మార్గాన్ని అనుసరిస్తూ అనాదిగా వస్తున్న సాంప్రదాయం కార్తీక మాసంలోని వనభోజనాలు అన్నారు. భారతీయ ఆయుర్వేదంలో వృక్షజాతికి ఉన్న ప్రాముఖ్యత అందరికీ తెలిసిన విషయమే, అందుకే మంచు కురిసే సమయంలో ఉసిరి చెట్టు కింద పూజించి, వండిన ఆహారాన్ని ఆ చెట్టు కింద ఆరగిస్తే కార్తీక మాసంలో గొప్ప పుణ్యఫలం దక్కుతుందని కార్తీక పురాణం చెబుతోంది అన్నారు. ప్రత్యేకించి ఆదివారాలు, ఇతర సెలవు దినాల్లో కార్తీక వనభోజనాలు సమీప ఉద్యానవనాలలో, తోటల్లో, నదీ ప్రాంతాలు, సముద్ర తీర ప్రాంతాల్లో జరుపుకుంటారు అన్నారు. పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్నేహితులు సపరివారంగా విందు భోజనాలు చేయడం వెనుక భక్తీ ఆధ్యాత్మిక భావనలు మెండుగా ఉంటాయి అన్నారు. మచిలీపట్నం న్యాయవాదుల సంఘం వారు జెట్టి వారి తోటలో కార్తీక వన సమారాధన ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ ఆధ్యాత్మికతతో పాటు ఐక్యతను చాటుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి, ఎస్ చినబాబు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, జియావు షేక్ ఉద్దీన్, నాలుగవదనపు జూనియర్ సివిల్ జడ్జ్, వెంకట వాహిని, న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, తుంగల హరిబాబు, కొట్టే రఘురాంలతోపాటుగా న్యాయవాదులు, ఎస్ నగర్ నాథ్, శీతల ప్రసాద్, పుప్పాల ప్రసాద్, జీవీఎల్ నరసింహారావు, పి దేవేంద్ర కుమార్, భాగ్యరాజు, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు, మట్టా వెంకట సుబ్బారావు, పుప్పాల సూరిబాబు, రమాదేవి, మాదివాడ వెంకట నరసింహారావు తదితర న్యాయవాదులతో పాటు న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, న్యాయవాద గుమస్తాలు, దోమతోటి నాగేశ్వరరావు, రామాంజనేయులు, గోపి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వివిఐటి బాలోత్సవ్‌కు సర్వం సిద్ధం




**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రపంచ తెలుగు బాలల పండుగ వివిఐటి బాలోత్సవ్ 2023 సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల ప్రాంగణం పూర్తిగా సిద్ధమైనది. ప్రఖ్యాతి గాంచిన వివిఐటి బాలోత్సవ్ వేడుకలలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా 600 పాఠశాలల నుండి 14000 మంది విద్యార్థులు ఇప్పటికే నమోదు చేసుకున్నారు. 20 అంశాలు, 61 విభాగాలలో పోటీలు నిర్వహించే బాలోత్సవ వివిఐటి ప్రాంగణంలో 30 వేదికలను ఏర్పాటు చేసారు. వివిఐటి బాలోత్సవ్ అధ్యక్షులు వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలు, దూరప్రాంతాల నుండి విచ్చేయు విద్యార్థులకు మార్గనిర్దేశం కొరకు గుంటూరు, విజయవాడ నగరాలలోని బస్టాండు, రైల్వే స్టేషన్‌లో సేవా కేంద్రాలను ఏర్పాటుచేసి కళాశాలకు చెందిన బస్సుల ద్వారా బాలోత్సవ్ ప్రాంగణానికి తరలించటం జరుగుతున్నదని అన్నారు. పోటీలలో పాల్గొనేందుకు బాలోత్సవ్ ప్రాంగణానికి చేరుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఉచిత వసతి, భోజనం సౌకర్యాలను అందచేస్తున్నామని తెలిపారు. ఆయా రంగాలలో నిష్ణాతులైన నిపుణులను న్యాయనిర్ణేతలుగా నియమించి పోటీలలో పాల్గొనే విద్యార్థులకు తగు సూచనలు అందించటం జరుగుతున్నదని వివరించారు. బాలోత్సవ్ ప్రాంగణంలో వివిఐటి కళాశాలకు చెందిన స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్, 600 మంది ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులలు బాలోత్సవ్ విచ్చేసిన వారికి అవసరమైన సేవ కార్యక్రమాలను అందిస్తారనీ, 300 మంది ఎన్.సి.సి విద్యార్థులు రక్షణ, భద్రత కొరకు కేటాయించడం జరిగినదని తెలిపారు. వేల సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటున్న నేపధ్యంలో ప్రాథమిక చికిత్స కొరకు పెదకాకాని ప్రాధమిక ఆరోగ్యకేంద్రం, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్యకేంద్రం, అంబులెన్సును ఏర్పాటు చేశామని అన్నారు. పోటీ వేదికల వద్ద వివిఐటి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు సహాయ సహకారాలను అందిస్తారని తెలిపారు.

# కేఎల్‌యులో ఘనంగా ప్రపంచ నేలల దినోత్సవం




**తాడేపల్లి మేజర్ న్యూస్ :** ప్రపంచ నేలల దినోత్సవాన్ని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ పి రత్న ప్రసాద్ మాట్లాడుతూ మానవ మనుగడతో పాటు జీవ కోటికి నేల– నీరు ఎంతో అవసరమన్నారు. నీరు లేకుండా నేల లేకుండా భూమ్మీద జీవరాసులు మనుగడ సాగించడం సాధ్యపడదన్నారు. ఆధునిక టెక్నాలజీ పుణ్యమా అని ప్లాస్టిక్ వ్యర్థాలలతో సారవంతమయిన నేల కూడా కలుషితమవుతుందన్నారు. నీరుకి మట్టికి విడదీయలేని అనుబంధం ఉందన్నారు. మనిషికి అవసరమైన ఆహారం తయారు కావాలంటే మట్టికి నీటిని అందించినప్పుడు మాత్రమే ఆ మొక్కలకు జీవం అందుతుందన్నారు. మనిషికి మట్టి–నీరు గొప్ప వరమన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరిపైనా ఉందన్నారు. వ్యవసాయ విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ మాట్లాడుతూ ఆధునిక యుగంలో ఆహార కొరత లేకుండా అందరికీ ఆహారాన్ని అందించే భాధ్యత వ్యవసాయ విభాగ విద్యార్థుల పైన ఉందన్నారు. వ్యవసాయాన్ని దండగా అనే విధంగా కాకుండా వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా మార్చే విధంగా ఆధునిక వ్యవసాయంలో మార్పులు అవసరమన్నారు. ఆ దిశగా పలురకాల పరిశోధనలు ఇప్పటికే వ్యవసాయ రంగంలో జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక నుండి వచ్చిన ఆచార్యురాలు ప్రభావతి మాట్లాడుతూ అన్ని రకాల చదువులలో కెల్లా వ్యవసాయ సైన్స్ గొప్పదన్నారు. ప్రపంచం మొత్తం వ్యవసాయం మీద ఆధారపడి ఉందన్నారు భారతదేశానికి వ్యవసాయమే వెన్నెముక అన్నారు వ్యవసాయాన్ని భారతదేశాన్ని విడదీసి చూడటం కష్టమన్నారు. ఒక మొక్కకు ప్రాణం పోసుకున్న దగ్గర నుండి ఆహారంగా తయారయ్యే వరకు దానికి కావలసిన లవణాలను మట్టి – నీటి ద్వారా గ్రహిస్తుందన్నారు. అదేవిధంగా వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ కూడా ప్రపంచంలో ఎక్కడికెళ్లినా ఉద్యోగం సాధిస్తారని దీమా వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ విభాగ విద్యార్థులకు వకృత్వ పోటీలను నిర్వహించారు. అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రసంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్. ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్, డాక్టర్ కె. సుబ్బారావు, లైఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బుచ్చి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడలో త్వరలో ఆక్వా డైమండ్స్ సంస్థ షోరూమ్ ప్రారంభం

**విజయవాడ మేజర్ న్యూస్ :** వజ్రభరణాల రంగంలో పేరొందిన ఆక్వా డైమండ్స్ సంస్థ విజయవాడలో త్వరలో షోరూమ్ ని ప్రారంభించనున్నారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా విజయవాడ నగరంలో ఘనంగా ప్రీ లాంచింగ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఆక్వా డైమండ్స్ లో ఆకర్షణీయమైన డిజైన్లలో రూపొందించిన విభిన్న శ్రేణి ఆభరణాలను ప్రదర్శనలో ఉంచారు. వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా సంప్రదాయ ఆధునిక మేళవింపుతో రూపొందించిన ఆభరణాలు మగువలను విశేషంగా ఆకట్టుకున్నాయి.. నోవటేల్ హోటల్లో ఆక్వా డైమండ్స్ ప్రీ లాంచింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆకృతి, గౌరీ సిల్క్స్ కి సంబందించిన ఆక్వా డైమండ్స్ లాంచింగ్ కార్యక్రమం ఆదివారం వినియోగదారుల మధ్యన విజయవాడలో జరిగింది. ఈ సందర్భంగా ఆక్వా డైమండ్స్ మేనేజింగ్ పార్టనర్స్ పి.అనురాధ, ఏ.గాయత్రి, ఆక్వా డైమండ్స్ ఫౌండర్ చేతన్ అగర్వాల్, డైరెక్టర్ సేజల్, గౌరీ సిల్క్స్ ఛైర్మన్ కే.శ్రీనివాస్ రావు, ఆకృతి గ్రూప్స్ అధినేత గుర్రం మురళి ప్రీ లాంచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 17న విజయవాడ లబ్బీపేటలో షో రూం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళలు కోరుకునే రీతిలో అధునాతన డిజైన్లలో ఆభరణాలు లభిస్తాయని వారు చెప్పారు. గౌరీ సిల్క్స్ కి ఏంతో మంచి పేరు ఉందని వారు చెప్పారు. పట్టణాలు, నగరాల్లో గౌరీ సిల్క్స్ నీ ప్రజలు ఎంతగానో ఆదరిస్తారని వారు గుర్తు చేశారు. ఆక్వా జ్యూయలరికి సొంత మ్యానుఫాక్చరింగ్ యూనిట్ ఉందని చెప్పారు. మన్నిక నాణ్యత కు ఆక్వా జ్యువలరిలో తిరుగు ఉండదని వారు అన్నారు.

## మురుగు పారదు.. అధికారులు కదలరు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పంచాయితీ అధికారుల నిర్లక్ష్యం పంచాయితీ ప్రజలకు శాపంగా మారింది. డ్రెయినేజిల ద్వారా ముక్కులు పగిలిపోయేలా మురుగు కంపు కొడుతున్న పంచాయితీ అధికారులు చోద్యం చూస్తూమురుగు నీరు పోయేందుకు చర్యలు మాత్రం చేపట్టడం లేదు. ఇటీవల మిచాంగ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు వీధులలో మురుగు కాలువల్లో పూడికలు తీయడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీని వల్ల మురుగు కదలక తిష్ట వేయడంతో నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడంతో పాటు రోగాల భారీన పడుతున్నామని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అధికారులు, నాయకులు ఎన్నికల సమయంలో చూపించిన శ్రద్ధ తరువాత కనిపించడం లేదని డ్రైయినేజి వ్యవస్థపై ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మురుగు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. డ్రైయినేజి వ్యవస్థపై శ్రద్ధ చూపకపోవడంతో చినుకు పడితే చాలు డ్రైయినేజి లు పొంగి రహదారులు జలమయమవుతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా పంచాయితీలోని సమస్యలతో ప్రజలు భాదలు పడుతున్నారు. వర్షపు నీరు పోవడానికి సరైన డ్రైయినేజి వ్యవస్థ సరిలేకపోవడంతో రహదారులు అన్నీ చిత్తడిచిత్తడిగా మారుతున్నాయి. దీంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాలు పాలవుతున్నారు.

## వైసీపీ విద్యార్థి నేత వినోద్‌కు అభినందనల వెల్లువ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నాడు ప్రజా సమస్యల పోరాటాలు అయినా,నేడు అదే ప్రజలకు అందిస్తున్న సేవలలో అయినా ఎప్పుడూ ముందు ఉండే వ్యక్తి వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చిన్న బత్తిన వినోద్ అని తోగట వీర క్షత్రియ సంఘ సభ్యులు అభినందండించారు.ఆదివారం సంపత్ నగర్‌లోని రామనామ క్షత్రంలో ఓ ఫంక్షన్ కార్యాలయంలో తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో అభినందన సభలో వినోద్‌నీ తోగట వీర క్షత్రియ సంఘం గుంటూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడి గా ఏకగ్రవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు మోడెం వీరాంజనేయలు,జిల్లా అధ్యక్షులు మల్లి కార్జున్ అభినందనలు తెలిపారు. ఈ సంద్భంగా జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు వినోద్ మాట్లాడుతూ తొగట వీర క్షత్రియ సంఘం కీర్తి ప్రతిష్టలను మరింత పెంపొందెల, బాధ్యతాయుతంగా తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్థ వతంగా నిర్వహిస్తా అని తెలిపారు. కార్యక్రమం లో తొగట వీర క్షత్రియ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.